## విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.27-10-2021.**

## మహిళా మిత్ర సభ్యులు మరియు మహిళా పోలీస్(ఎమ్.ఎస్.కె/జి.ఎమ్.ఎస్.కె)లతో సమావేశమైన విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారు.

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలోని మహిళల భద్రత, రక్షణ కోసం ప్రత్యేక దృష్టి పెట్టి వాటిని నివారణకు విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ బి.శ్రీనివాసులు, ఐ.పి.ఎస్., గారి ఆదేశాల మేరకు విజయవాడ నగరంలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలలో మహిళా మిత్ర సభ్యులు మరియు మహిళా పోలీస్ (ఎమ్.ఎస్.కె/జి.ఎమ్.ఎస్.కె)లతో సమావేశం అవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా ది.27.10.2021వ తేదీన పోలీస్ కమీషనర్ గారు అన్ని పోలీస్ స్టేషన్లలోని మహిళా మిత్ర సభ్యులు మరియు మహిళా పోలీస్ (ఎమ్.ఎస్.కె/జి.ఎమ్.ఎస్.కె)లతో జూమ్ మీటింగ్ ద్వారా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గారు మాట్లాడుతూ...సమాజంలో జరుగుతున్న బాల్య వివాహాలు, బాల కార్మికులు, వరకట్న వేదింపులతో బాదపడుతున్న మహిళలు, అక్రమ సారా తయారీ, విక్రయాలు మరియు గంజాయి విక్రయాలు/సేవించడం, మహిళలను వేదించడం/అసభ్యకరంగా ప్రవర్తించడం వంటి మహిళల భద్రతకు సంబంధించిన ప్రమాదకర ప్రదేశాలను గుర్తించి సదరు సమాచారాన్ని పోలీస్ స్టేషన్ యొక్క అధికారులకు సమాచారం ఇవ్వటం మహిళా మిత్ర సభ్యులు మరియు మహిళా పోలీస్(ఎమ్.ఎస్.కె/జి.ఎమ్.ఎస్.కె)ల యొక్క ప్రధమ కర్తవ్యం అని, సమాజంలో మహిళలు, బాలికలు, ఒంటిరిగా నివసించే ఒంటరి మహిళలు మరియు ఒంటరి వృద్ధులపై జరిగే లైంగిక వేధింపులు నివారించడానికి మహిళల భద్రత కొరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రవేశ పెట్టిన దిశ మొబైల్ యాప్ యొక్క ఆవశ్యకత దానిని డౌన్లోడ్ చేసుకునే విధానం మొదలగు విషయాలను గురించి ఇంటింటికి వెళ్ళి వారి ఆండ్రాయిడ్ ఫోన్లలో తప్పనిసరిగా డౌన్లోడ్ చేయించవలెను మరియు ఆ యాప్‌ను ఏ విధముగా ఉపయోగించాలని వారికి తెలియచేయాలని, అలాగే మహిళా పోలీసులు, వాలంటీర్లు మరియు మహిళా మిత్ర సభ్యుల సమన్వయంతో పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే అసాంఘిక కార్యక్రమాలు, ప్రమాదకరమైన వ్యక్తులు, అనుమానాప్పదమైన కొత్త వ్యక్తులు, నేరస్థులు, రౌడీల కార్యకలాపాలు, దొంగలు, దొంగ సొత్తు కొనేవారు మరియు చట్ట వ్యతిరేక కార్యక్రమాలు గురించి పూర్తి సమాచారం సేకరించి వెంటనే పోలీస్ స్టేషన్ అధికారులకు తెలియచేయాలని వారికి వివరించారు.

అనంతరం పోలీస్ కమీషనర్ గారు అన్ని పోలీస్ స్టేషన్ల నుండి మీటింగ్‌లో పాల్గొన్న మహిళా మిత్ర సభ్యులు, మహిళా పోలీసుల యొక్క అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు... ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ గారితో మహిళా పోలీసులు మాట్లాడుతూ...పోలీస్ వ్యవస్థతో కలిసి పనిచేయడం చాలా సంతోషంగా ఉంది అని సమాజానికి మేలు చేయడానికి ఇది మాకు ఒక మంచి అవకాశం అని అన్నారు.

ఈ కార్యక్రమంలో అడ్మిన్ డి.సి.పి. శ్రీమతి మేరీ ప్రశాంతి, దిశ ఏ.సి.పి. శ్రీ వి.వి.నాయుడు, ఇన్‌స్పెక్టర్ శ్రీ వాసవి, వాసవ్య మహిళామండలి సభ్యురాలు శ్రీమతి డా॥ కీర్తి గారు మరియు మహిళా మిత్ర సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

--x--